క్లుప్తంగా

కొత్తముప్పర్రులో అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు



ఎంపీ కోటగిరి శ్రీధర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కొత్తముప్పర్రు ప్రజాప్రతినిధులు

దెందులూరు: కొత్తముప్పర్రులో అభివృద్ధి పనులకు ఎంపీ నిధులు మంజూరు చేస్తానని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ అన్నారు. శుక్రవారం ఎంపీ కార్యాలయంలో కోటగిరి శ్రీధర్‌ను కొత్తముప్పర్రు సర్పంచ్ తోట గోవర్ధన్, ఎంపీటీసీ జయరాజు, ఉపసర్పంచ్ కర్రే ఆంద్రేయా, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు వనం నర్సింహమూర్తి, గృహసారథి నందూరి రాములు, పూర్ణచంద్రరావు కలిశారు. గ్రామంలో కమ్యూనిటీ హాలు, శ్మశాన వాటిక అభివృద్ధిపై చర్చించారు. కొత్తముప్పర్రు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ ప్రజాప్రతినిధులతో అన్నారు. గ్రామానికి నిధుల మంజూరుకు హామీ ఇచ్చిన ఎంపీకి ప్రజాప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగ మేళాలో ఆరుగురి ఎంపిక

గణపవరం: గణపవరంలోని చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగ మేళాలో పేటీఎం సంస్థలో పనిచేయడానికి ఆరుగురు అభ్యర్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ నిర్మలకుమారి తెలిపారు. వీరు పేటీఎం సంస్థ తరపున ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పని చేస్తారన్నారు. పేటీఎం సంస్థ, జవహర్ నాలెడ్జ్ కేంద్రం ఆధ్వర్యంలో ఈ ఉద్యోగ మేళా నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ మధురాజు, న్యాక్ కోఆర్డినేటర్ టి.అక్కిరాజు పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందించారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు



కుస్తీ పోటీలను ప్రారంభిస్తున్న ఎస్‌జీఎఫ్ కార్యదర్శి జయరాజు

పెదవేగి : ప్రతి క్రీడాకారుడు ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కే జయరాజు తెలిపారు. శుక్రవారం పెదవేగిలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి అండర్ 19 క్రీడాకారులకు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ పాఠశాలలో జిల్లాస్థాయి రెజ్లింగ్, టెన్నికాయిట్, త్రో బాల్ తదితర క్రీడలకు పోటీలు నిర్వహించామన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై శ్రీనివాసరావు ఇతర కళాశాల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఘన సత్కారం



దారపురెడ్డి శ్రీనివాస్‌కు ఆదర్శగురువు అవార్డు ప్రదానం చేసి సత్కరిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: రాచూరు-1 పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దారపురెడ్డి శ్రీనివాస్, నాచుగుంట- 2 పాఠశాల ఉపాధ్యాయురాలు గొర్లె వెంకట సత్యవతిని రాజమహేంద్రి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రాజమండ్రిలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రెడ్డి బాబు, నమతల రమేష్, అధ్యక్షుడు చలమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో నన్నయ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ పద్మనాభరాజు, షార్ గ్రూపు డైరెక్టర్ పి.గోపి కృష్ణ చేతుల మీదుగా వీరిని సత్కరించారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యకర్తల మండల సమావేశం

ఉంగుటూరు: వైఎస్సార్ సీపీ ఉంగుటూరు మండల కార్యకర్తలు సమావేశం శనివారం మధ్యాహ్నం 3గంటలకు నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మరడ మంగారావు తెలిపారు. ఈ సమాశంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, వివిధ హోదాల్లో పార్టీలో పదవుల్లో ఉన్న మండలస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరుకావాలని మంగారావు కోరారు.

నేడు కేవీపీలో ముఖ్య కార్యకర్తల సమావేశం

నిడమర్రు: గణపవరం కేవీపీ కల్యాణ మండపంలో శనివారం ఉదయం 9.30 గంటలకు గణపవరం, నిడమర్రు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, మండల జేసీఎస్ కన్వీనర్లు, సర్పంచ్‌లు, సచివాలయ కన్వీనర్లు హాజరవ్వాలని సత్యకుమార్ కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం

- పేదలకు నాణ్యమైన వైద్య సేవలు
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



నిడమర్రు: బువ్వనపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో మహిళకు మందుల కిట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



పెదపాడు: పాతముప్పర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

గణపవరం: గ్రామీణ పేదలకు నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా వారి చెంతకే తెచ్చి అందిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన రావడంతో ఇక ముందు కూడా కొనసాగిస్తామని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం గణపవరం మండలం సరిపల్లెలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన సభకు సర్పంచ్ చనుమూరి లక్ష్మీభవాని అధ్యక్షత వహించారు. సభలో వాసుబాబు మాట్లాడుతూ పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్యసేవలు ఉచితంగా మీ గ్రామంలోనే అందించాలన్న ధ్యేయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఇప్పటికే ఉంగుటూరు నియోజకవర్గంలో 15 వైద్య శిబిరాల్లో 9 వేల మందికి వైద్యసేవలు, ఉచితంగా మందులు అందజేశామన్నారు. వైద్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దేవారపు సోమలక్ష్మి, ఎంపీపీ అర్ధవరం రాము, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ దండు రాము, గ్రామ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు దగ్గు నాగేంద్ర, తహసీల్దార్ పమ్మి లక్ష్మి, ఎంపీడీవో జ్యోతిర్మయి, వైద్యాధికారులు పులపర్తి సంతోష్, కిరణ్మయి, ఉప సర్పంచ్ క్రొవ్విడి సాయి, వైఎస్సార్ సీపీ నాయకులు తెనాలి సునీల్, చనుమూరి శివ, సాన సత్యనారాయణ, గుల్లిపల్లి మాధవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు ప్రత్యేక శిక్షణ

పెదపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష పథకంపై ప్రజల్లో అనూహ్య స్పందన లభిస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు తెలిపారు. పెదపాడు మండలంలోని పాతముప్పర్రులో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో చైర్స్ పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. స్పెషలిస్టు డాక్టర్లు రోగుల వద్దకు వచ్చి వైద్య సేవలు, ఉచితంగా మందులు అందిస్తున్నారని చెప్పారు. పాతముప్పర్రులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పాతముప్పర్రు, జయపురం గ్రామాలకు చెందిన 400మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్‌చౌదరి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు, ఈఓ ఆర్డీ సాధనాల సూర్యకుమార్, స్థానిక నాయకులు బత్తుల ఏసురాజు, స్థానిక పీహెచ్‌సీ వైద్యులు డాక్టరు చక్రధర్, డాక్టరు పాల్, పంచాయతీ కార్యదర్శి విజయకుమారి, వీఆర్వోలు పాల్గొన్నారు.



ఉంగుటూరు: చేబ్రోలులో ఆరోగ్య సురక్ష శిబిరం

బువ్వనపల్లి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

నిడమర్రు: రాష్ట్ర ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం బువ్వనపల్లి యూపీ స్కూల్లో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష వైద్య శిబిరంలో ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొని మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రూ.5 లక్షల లోపు ఆదాయం ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా 550 మందికి వివిధ వైద్య చికిత్సలు నిర్వహించి మందుల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వెజ్జు వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ కమిటీ జాయింట్ సెక్రటరీ సంకు నాగశేషు, వైస్ ఎంపీపీ సమయం వీరరాఘువులు, సర్పంచ్ కిలారి సత్యవతి రవిబాబు, ఉప సర్పంచ్ వెల్లంకి నరేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాన్వెంట్ శ్రీను, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, ఎంపీడీవో జి. విజయలక్ష్మి, తహసీల్దారు బి. సాయిరాజు తదితరులున్నారు.

ప్రజల వద్దకే వైద్యం

దెందులూరు: పేదల ప్రజల వద్దకే వెళ్లి వైద్యం అందించాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం దోసపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దోసపాడు గ్రామంలో 350 మందికి వైద్య పరీక్షలు, సేవలు అందించారన్నారు. తొలుత వైద్యశిబిరంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఎంపీటీసీ పెద్దిశెట్టి రోహిణి, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య రక్షణే ధ్యేయం

పెదవేగి : ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయమని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గార్లమడుగు ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, ఎంపీడీవో జీఆర్ మనోజ్, సర్పంచ్ జిజ్జువరపు నాగరాజు, నాయకులు తాతా సత్యనారాయణ, మేడికొండ కృష్ణారావు, ఎంఈఓ-2 అరుణ్‌కుమార్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శాంతారత్నం, సచివాలయ కార్యదర్శి, డాక్టర్లు మాధవి, భాగ్యశ్రీ, ప్రత్యూష పాల్గొన్నారు.

చేబ్రోలులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

ఉంగుటూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేబ్రోలు ప్రాథమిక పాఠశాల వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో పీహెచ్‌సీ వైద్యులు వర్మ, డా.శ్రావణరెడ్డితోపాటు ఎముకల స్పెషలిస్టు కార్తీకిరణ్, గైనగాలిజిస్టు డా.ఆషాపూర్ణిమ వైద్యసేవలు అందజేశారు. ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు సహకరించారు. వైద్యశిబిరాన్ని ఎంపీడీవో ప్రేమాన్విత, సర్పంచి రందేలక్ష్మీసునీత, గ్రామ ఎంపీటీసీ సభ్యులు రాయి లక్ష్మి, మనసాల నాగమణి, కోఆప్షన్ సభ్యుడు షాజహాన్, డీటీ బొడ్డేపల్లి ప్రసాదు, ఎంఈవో 2 కె.శ్రీనివాసులు, పంచాయతీ ఈవో రవి పర్యవేక్షించారు. 406మంది వైద్యసేవలు పొందారు.

సీఎం జగన్ పాలనకు మెండుగా ప్రజా దీవెనలు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- అడవికొలనులో గడపగడపకు మన ప్రభుత్వం



అడవికొలనులో ప్రభుత్వ పథకాల బ్రోచర్‌ను లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

నిడమర్రు: సీఎం జగన్ పాలనకు మెండుగా ప్రజా దీవెనలున్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా గడపగడపకూ వైఎస్సార్ ప్రభుత్వానికి అన్ని వర్గాల నుంచి మద్దతు పెరుగుతోందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. అడవికొలనులో శుక్రవారం ఎమ్మెల్యే వాసుబాబు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకూ గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. నియోజకవర్గంలో చేపట్టిన ఈ కార్యక్రమం 204వ రోజుకు చేరుకుందని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ లబ్ధిదారులకు సంక్షేమ బ్రోచర్లను వాసుబాబు స్వయంగా అందించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆయా పథకాల నగదును నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. అర్హులైనవారు నాయకులు, దళారులు చుట్టూ తిరగకుండా నేరుగా గ్రామ సచివాలయం వద్దకు వెళ్లి స్వయంగా దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందే అవకాశం దేశంలో ఏపీ ప్రజలకు మాత్రమే ఉందన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటు పడుతున్న ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజలు వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వాసుబాబు ఓటర్లను కోరారు. గడప గడపకు వెళ్లినప్పుడు స్థానికులు చెప్పిన సమస్యలు తక్షణం పరిష్కరించేలా ఎమ్మెల్యే వాసుబాబు గ్రామ సచివాలయ సిబ్బందికి సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపోలు సుబ్బారావు, సర్పంచ్‌లు పాల వెంకటేశ్వరరావు, పుప్పాల మెహర్‌కుమార్, సొసైటీ అధ్యక్షుడు పోశింశెట్టి గణేష్, ఎంపీటీసీ మజ్జి శ్రీను, శివాలయం చైర్మన్ నిమ్మల సుబ్రహ్మణ్యం, కేశవస్వామి ఆలయ చైర్మన్ పాపోలు తిరుమల రావు, నిమ్మల రమేష్, ఆర్‌బీకే చైర్మన్ పాపోలు సుబ్బారావు, మండల సచివాలయాల కన్వీనర్ నౌడు అచ్యుత రామారావు, వైఎస్ ఎంపీపీ సమయం వీర రాఘువులు తదితరులున్నారు.

చెట్టున్నపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే పూర్తి



చెట్టున్నపాడులో మహిళకు ప్రాథమిక వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

భీమడోలు: చెట్టున్నపాడులో ఈనెల 7వ తేదీ శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇంటింటికీ వెళ్లి వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమం నూరుశాతం పూర్తి చేసారు. కొల్లేరు గ్రామం చెట్టున్నపాడులోని 997 కుటుంబాలకు చెందిన 2,826 మంది ప్రజలకు ప్రాథమిక వైద్య పరీక్షలు చేసారు. గ్రామంలోని ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే చేసారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిపై ఆన్‌లైన్‌లో సమాచారాన్ని నమోదు చేసుకున్నారు. గ్రామంలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్షా శిబిరానికి విధిగా హాజరు కావాలని, అవసరమైన మందులను ఉచితంగా అందిస్తారని శుక్రవారం ఇంటింటికీ వెళ్లి సర్వే బృందాలు తెలియజేసారు. వందలాది మందికి కూపన్లు అందించారు.

భీమడోలు సీఐగా భీమేశ్వర రవికుమార్ బాధ్యతల స్వీకరణ



ఎమ్మెల్యే వాసుబాబును మర్యాదపూర్వకంగా కలిసిన సీఐ భీమేశ్వర రవికుమార్

భీమడోలు: భీమడోలు సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్‌గా బి.భీమేశ్వర రవికుమార్ శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. కృష్ణాజిల్లా చల్లపల్లి సీఐగా పని చేస్తూ భీమడోలు సీఐగా బదిలీ అయ్యారు. భీమడోలు సర్కిల్ కార్యాలయంలో నూతనంగా విధుల్లో చేరిన సీఐ బి.భీమేశ్వర రవికుమార్‌ను భీమడోలు, ద్వారకాతిరుమల ఎస్సైలు చావా సురేష్‌కుమార్ సుధీర్ మర్యాదపూర్వకంగా కలిసారు. గతంలో ఈయన ఉమ్మడి జిల్లాలో ఏలూరు వన్‌టౌన్ ఎస్సైగా విధులు నిర్వర్తించారు. మచిలీపట్నం, అవనిగడ్డ, టీటీడీ విజిలెన్స్ విభాగం, చల్లపల్లి సీఐగా పని చేసారు. బదిలీల్లో భాగంగా రవికుమార్‌ను ఉన్నతాధికారులు భీమడోలు సీఐగా బదిలీ చేసారు. అనంతరం సీఐ బీబీ రవికుమార్ ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే సూచించారు. పోలీస్ సిబ్బంది, ప్రజల సహకారంతో సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల విఘాతం కలుగకుండా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సీఐ బీబీ రవికుమార్ అన్నారు.

విద్యార్థులకు పోషకాహారం అందించాలి



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న పెదపాడు తహసీల్దార్ జీ విజయకుమార్‌రాజు తదితరులు

పెదపాడు: విద్యార్థులకు నాణ్యమైన భోజనం తయారు చేసి అందించాలని పెదపాడు తహసీల్దార్ జీ విజయ కుమార్ రాజు తెలిపారు. మండలంలోని పాతముప్పర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేసారు. పేద విద్యార్థులు పోషకాహార లోపంతో విద్యలో వెనకబడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం మధ్యాహ్నం భోజనంతో పాటు అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందని చెప్పారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట పెదపాడు ఎంఈఓ డీవీ రమణ, ప్రధానోపాధ్యాయుడు గిరిబాబు వీఆర్వోలు నర్సింహ, శ్రీను పాల్గొన్నారు.

చేబ్రోలు అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

ఉంగుటూరు: నారాయణపురం వివేకానంద జిల్లా పరిషత్ హైస్కూలు, చేబ్రోలు అంగన్‌వాడీ కేంద్రం (192)ను శుక్రవారం ఫుడ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు కోనే సత్యనారాయణ పరిశీలించారు. ఆహారం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. వంట ప్రదేశాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. రికార్డులను స్టాకును పరిశీలించారు. హైస్కూలు హెచ్‌ఎంకు పలు సూచనలు చేశారు. ఆర్వో ప్లాంటు మరమ్మతులు చేయాలని కంపెనీవారికి రెండు నెలలుగా ఫోను చేసినా స్పందనలేదని హెచ్‌ఎం రాంబాబు తెలియజేశారు.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ప్రజాప్రతినిధులు

దెందులూరు: గాలాయగూడెంలో అగ్నిప్రమాదం కారణంగా ఇల్లు పూర్తిగా దగ్ధమైన బాధితురాలు పరిమి శ్రీదేవిని శుక్రవారం దెందులూరు మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ సొంగా వెంకటేశ్వరరావు పరామర్శించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సూచనల మేరకు రూ. 5 వేలు ఆర్థికసాయాన్ని, నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, వీఆర్ఓ విష్ణు, వార్డు మెంబర్లు కే.శ్రీధర్, రాజేష్ ఉన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఏలూరు జిల్లా జేసీఎస్ అధ్యక్షుడు వైఎస్‌వీ శివరావు, చింతా అనిల్‌గౌడ్, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఎమ్మెల్యే కొఠారు పరామర్శ

దెందులూరు: మనుబోలు సత్తెమ్మ ఆకస్మిక మరణం బాధాకరమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. శుక్రవారం మేధినరావుపాలెం సర్పంచ్ మనుబోలు దుర్గాకుమారి రాజు మాతృమూర్తి సత్తెమ్మ మృతి చెందారు. ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి సర్పంచ్ ఇంటికి వెళ్లి సత్తెమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, నివాళులర్పించారు. జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం గంగరాజు, పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్ కృషి

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- వంగూరులో గడపగడపకు మన ప్రభుత్వం



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, చిత్రంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు

పెదవేగి : అభివృద్ధే ధ్యేయంగా ప్రజా సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఆయన వంగూరు పంచాయతీ పరిధిలోని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్దకు వెళ్లినప్పుడు వైఎస్సార్ సీపీ పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అవినీతికి అవకాశం లేకుండా పథకాలు అందించాలని ఆయన అన్నారు. 2024 ఎన్నికలలో ప్రజలు మళ్లీ వైఎస్సార్ సీపీ మద్దతు తెలిపి ఘన విజయం అందించాలని కోరారు. వంగూరు గ్రామంలో దాదాపు 300 మందికి ఇళ్ల స్థలాలు, 180 మందికి ఇళ్ల స్థలాలు, సొంత స్థలాలున్న 120 మందికి ఇంటి నిర్మాణానికి రుణాల మంజూరు చేశామని తెలిపారు. రూ.1.20 కోట్లతో గ్రామంలో రోడ్లను అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. రూ.1.90 కోట్ల వ్యయంతో గ్రామంలోని పాఠశాలలను నాడు- నేడు పథకంలో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే చెప్పారు. సచివాలయం, ఆసుపత్రి నిర్మించినట్టు తెలిపారు. అనంతరం అబ్బయ్య చౌదరి ఇంటింటికీ వెళ్లి పథకాల అమలుపై ప్రజలు అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ తాతా రమ్య, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు, సచివాలయాల మండల కన్వీనర్ కేశన సతీష్, సర్పంచ్ చీలి రూతుజోసెఫ్, ఎంపీటీసీ సభ్యురాలు గొంగటి మరియమ్మప్రేమ్‌చంద్, ఉపసర్పంచ్ జలగం రామ్మోహనరావు, స్థానిక నాయకులు పానుగంటి అశోక్‌బాబు, పానుగంటి నాని, గోపిశెట్టి రాటాలు సత్యనారాయణ, కొట్టే సీతయ్య, పచ్చా విజయ శంకర్, కొట్టే సురేష్‌కుమార్, మేక శ్రీనివాసరావు, ఏపూరి శ్రీనివాస్, తహసీల్దార్ ఎస్ నాగరాజు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, ఈఓఆర్డీ శ్రీనివాసులు పాల్గొన్నారు.